



పెన్నాకు భారీ వరద..!
1.30 లక్షల క్యూసెక్కులు నీరు
సోమశిలలో ఐదు గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :పెన్నాకు భారీ వరద వస్తుంది. సంద్రంలో కురుస్తోన్న భారీ వర్షాలకు సోమశిలకు భారీగా వరద నీరు చేరుతోంది. శుక్రవారం సాయంత్రం 70 వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా, అధికారులు 78 వేల క్యూసెక్కులు పెన్నాకు వదులుతున్నారు. మొత్తం ఐదు గేట్లు ఎత్తివేసి కిందకు విడుదల చేస్తున్నారు. సంగం వద్ద పెన్నాకు 1.30 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుంది. దీనికి పెన్నా వదిలారు. బీరాపేరు, బొగ్గేరు, కేతమన్నేరు వాగులు ఉద్ధృతంగా ప్రవహించడంతో పెన్నాకు భారీగా వరద వస్తుంది. పెన్నా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.



నేటి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు..!

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ గత కొద్దిరోజులుగా నిలిపేసిన ఎన్‌టీఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మె విరమించాయి. ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో నేటి నుంచి ఆరోగ్య శ్రీ పునరుద్దరించడానికి అంగీకారం కుదిరింది...ప్రభుత్వం పెండింగ్‌లో బిల్లులు చెల్లించకపోవడంతో ఎపి స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేషన్ (ఆషా) గత నెల 10 నుంచి ఆరోగ్యసేవలు నిలుపుదల చేసింది. సుమారు 21 రోజులు సమ్మె చేశారు. ఆరోగ్య శ్రీ రోగులు అనేక ఇబ్బందులు పడ్డారు.. ఎట్టకేలకు వారి సమస్యలకు తాత్కాలిక పరిష్కారం దొరకడంతో నేటి నుంచి ఆరోగ్య శ్రీ కేసులు చూడనున్నట్లు ఆషా ఒక ప్రకటలో తెలిపింది.

- 21 రోజులు రోగుల ఇబ్బందులు
- సమ్మె విరమించిన ఆషా
- పలు డిమాండ్లకు అంగీకారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవలు అందించిన నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో మెరుపు సమ్మెకు దిగారు. గత నెల 10 వతేదీ నుంచి రాష్ట్ర వ్యాపితంగా సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. 2005 నుంచి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకం అమలు జరుగుతోంది. నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో అనేక ఆసు పత్రులు వైద్యసేవల నుంచి తప్పుకున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 35 ఆసుపత్రులలో ఎన్‌టిఆర్ వైద్యసేవ అందిస్తున్నాయి. ఐదు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు సమ్మెలో ఉన్నాయి. ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవలు ట్రస్ట్ ద్వార 2446 వైద్యసేవ లందిస్తున్నారు. ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభం చినప్పటి నుంచి ప్యాకేజ్ పెరగలేదని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ.5 లక్షలు ఉన్నదానిని రూ.25 లక్షలకు పెంచారు. అనేక నిబంధనలు పెట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.ఆరోగ్య సేవలను రూ.25 లక్షలకు పెంచింది. ఇందులో రూ.2.50లక్షల వరకు ఇన్సూరెన్స్ కంపెనీలు కవర్ చేస్తుండగా, రూ.25 లక్షల వరకు ఆరోగ్య ట్రస్ట్ ద్వార ఇస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీ..

రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు , ఆషా సంఘ నాయకులు మధ్య జరిగిన చర్చలు సఫలమయ్యాయి. ఇందులో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అంగీకరించింది. నవంబర్ 15 వతేదీ లోపు రూ. 250 కోట్లు నిధులు విడుదల చేస్తారు. అన్ని బకాయిలను ఒటిఎస్ ద్వారా చెల్లించడానికి అంగీకారం కుదిరింది. యూనివర్సల్ హెల్త్ స్కీమ్ (యుహెచ్ఎస్) రూపకల్పన , అమలుకు ప్రభుత్వంతో ఆషా సభ్యులు కలిసి పనిచేయడానికి అంగీకరించారు. ప్రజా, ప్రయివేట్ బాగస్వామ్య ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతోంది. రాష్ట్ర వ్యాపితంగా పౌరులకు అందుబాటులో ఉండి, ఆరోగ్య శ్రీ సేవలు అందివ్వడానికి ఆషా ముందుకొచ్చింది. దీంతో సమ్మె విరమించినట్లు ప్రకటించింది...


అరవింద కిడ్నీ సెంటర్ ఆస్పత్రి (ఫైల్)


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

ప్రజాశక్తి -నెల్లూరు స్థానిక ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత కీర్తిశేషులు భారత మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి ఆమెకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో నేత దివంగత ప్రధానమంత్రి పదవిని అధిరోహించిన రెండవ ఉక్కు మహిళా కాంగ్రెస్ నేత ఇందిరాగాంధీ అన్నారు. ఇందిరమ్మ పేరు భారత దేశ చరిత్ర ఉన్నంతకాలం ఉండి తీరుతుందన్నారు పై కార్యక్రమంలోకోవూరు ఇన్‌ఛార్జ్ ఏటూరు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాలసుధాకర్, నెల్లూరు రూరల్ మోహన్ రెడ్డి, పవ్వరి గణేష్ బాబు, అల్లావుద్దీన్ ,షాజాఉద్దీన్, నాగిరెడ్డి రాజేష్ రెడ్డి కిషోర్, మల్లి ఖార్జున రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షపు నీటిని తొలగించాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లూరు మండలంలోని ఎస్సి కాలనీలోని గృహాల్లో చేరిన వర్షపు నీటిని తొలగించాలని రహదారుల్లో చేరిన వర్షపు నీటిని తొలగించాలని సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో ఎంపిడిఓ వై వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో వర్షపు నీరు ఇళ్లలో చేరి బియ్యం, నిత్యావసర వస్తువులు నీటిలో తడిసి పోడైపోయా యన్నారు. భారీ వర్షానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయలేదని కనీసం పరిశీలించడం కూడా లేదని గుడ్లూరు మండల సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు అధికారులకు తెలియజేశారు కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శులు కొట్టే వెంకయ్య, గుచ్చి మల్లికార్జున రావు, చేవూరు డేవిడ్, శెట్టిపల్లి బ్రహ్మయ్య, వెంకమ్మ, వెంకట లచ్చుమ్మ పాల్గొన్నారు.

ఉచిత మెగా మెడికల్ క్యాంపు



ప్రజాశక్తి-నెల్లూరు :పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని, ఎస్పి ఆదేశాల మేరకు, పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ప్రముఖ వైద్య నిపుణులచే ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపును అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజాసేవకే అంకితమైన పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. పోలీ సులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందని. మంచి ఆహారపు అలవాట్లు అలవరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పోలీస్ సిబ్బంది వారి పోలీస్ కుటుంబాలు వైద్య పరీక్షలు చేయించుకొని నిజజీవితంలో ఆరోగ్యంగా ఉండాలని సూచన చేశారు. పోలీసులు ప్రతి నిత్యం విధి నిర్వహణ లో 24 గంటలు డ్యూటీ చేయడం లో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం ,నిర్లక్ష్యం చేయడం వంటివి చేస్తుంటా రన్నారు. వారందరికీ ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా హెల్త్ చెకప్ చేపించుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్త గా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, లివర్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ట్రామా–ఆర్థోపెడిస్ట్సర్జన్, ల్యాప్రోస్కోపిక్, ఎండోస్కోపిక్, గైనకాలజీ, పల్మనాలజీ, డయాబిటాలజిస్ట్, డెర్మిటిస్ స్పెషలిస్ట్, కార్డియాలజీ, న్యూరో సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఫిజీషియన్, డెంటల్ వంటి విభాగాలలో ప్రముఖ వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించబడితంగా మందులు వితరణ చేశారు కార్యక్రమంలో దార్శిక్ : పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ శ్రీ అఖిలేష్, శ్రీ పి. మాధవ్ రావు, శ్రీ బి. రాజేంద్ర రెడ్డి, శ్రీ పి.సురేంద్ర కుమార్, శ్రీ యం.వెంకటేశ్వర్లు, శ్రీ పి.సుధీర్, శ్రీ కె. భాస్కర్, శ్రీ బి. రాజశేఖర్ రెడ్డి, శ్రీమతి యస్.శ్వేత, శ్రీ ప్రేమ దీప్, శ్రీమతి పి. వసుమతి, శ్రీ డి. అజయ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తుపాన్ నష్టాన్ని నివారించాం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :మొంథా తుపాన్ నష్టాన్ని ప్రభుత్వం నివారించగలిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయమే కారణ మని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖమంత్రి పార్థసారధి అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొంథా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో సిఎం అధికారయం త్రాంగాన్ని అప్రమత్తం చేశారన్నారు. పార్టీ, ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయ పరిచా రన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతకను వినియోగిం చారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బెంగుళూరులో కూర్చొని మాట్లాడు తున్నారన్నారు. గతంలో చెల్లించిన పరిహారం కన్నా మిన్నగా పరిహారం చెల్లిస్తా మన్నారు. రైతుల గురించి జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు,. ఆయన అధికారంలో ఉన్నప్పుడు రూ. 1650 కోట్లు ధాన్యం రైతులకు ఇవ్వకుంటే తమ ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. గతంలో కేవలం వరి , వేరుశనగ, పత్తి రైతులకు హెక్టార్‌కు రూ.17 వేలు ఇస్తే, తాము రూ.25 వేలు ఇస్తున్నామన్నారు. అరిటికి రూ.25 వేలు ఇస్తే, తాము రూ.35 వేలు ఇస్తున్నామని, కూరగాయలు, బొప్పాయికి రూ.17 వేలు ఇస్తే, తాము రూ. 30 వేలు ఇస్తున్నామన్నారు. పశు వులు చనిపోతే రూ.5వేలు ఇస్తే, తాము రూ. 10, మత్స్యకారులకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచా మన్నారు. గతంలో ఏ పంటకు నష్టపరి హారం ఇవ్వలేదని, తమ ప్రభుత్వం ఇప్పుడు ఇస్తుందన్నారు. సమావేశంలో ఎంఎల్‌సి బీద రవిచంద్ర, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జెడ్ శివ ప్రసాద్, టిడిపి నాయకలు , కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి

ఎస్‌ఎల్‌సితో విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :విద్యార్థులు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికి స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్.ఎల్.సీ) కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని నారాయణ గ్రూప్ డైరెక్టర్ పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు రూరల్ మండలం, ధనలక్ష్మీపురంలోని నారాయణ సీబీ ఎస్ఈ స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం అ త్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అ తిథిగా రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి తన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తన అభ్యాసం, సాధించిన విజయా లు, భవిష్యత్తు లక్ష్యాల గురించి స్వయంగా వివరించడం ఎస్.ఎల్.సి ముఖ్యోద్దేశమన్నారు. మరి ముఖ్యంగా విద్యార్థులు తమ ఆత్మవిశ్వాసాన్ని పెం చుకోవడానికి ఇది ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులురెడ్డి, కో–ఆర్డినే టర్ పావని, వైస్ ప్రిన్సిపల్స్ రేణుక, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లితండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నా రు.



వనం ఏర్పాటుకు సన్నాహాలు

పజాశక్తి-కందుకూరు: టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మియావాకి వనాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం చురుకుగా సాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవికుమార్,స్కందపురి సేవా సమితి కన్వీనర్ శ్రీమతి పువ్వాడ మౌనిక తెలిపారు. కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి అనుమతితో, స్కందపురి సేవాసమితి , టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో కుదుర్చుకున్న ఎంఒయులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఒక అడవితరహాలో మొక్కలను దగ్గరగా, దట్టంగా నాటి పెంచేటువంటి మియావాకి ప్రక్రియ ద్వారా ఈ వనాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు.50 రకాల మొక్కలను, ఒక్కొక్క రకానికి పది చొప్పున 500 స్థానీయ మొక్కలను, నాటి వాటిని పెంచడం ద్వారా సుమారు 1000 గృహాల నుంచి, వారు వినియోగించే ఏసీలు తదితర పరికరాల ద్వారా విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ ను ఈ దట్టమైన మియావాకి వనం తనలో కలుపుకొని, స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తుందని తెలియజేశారు.శుక్రవారం 1.5 ఎకరాల స్థలాన్ని సర్వే చేసి , మార్క్ చేయటం జరిగింది. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో , సూచనలతో చేపడుతున్న ఈ కార్యక్రమం, నవంబర్ నెలాఖరికల్లా పూర్తవుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, బాలు నాయక్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. రాజగోపాల్, జి బ్రహ్మయ్య, డాక్టర్ ఎన్వి శ్రీహరి, రత్న కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు :పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మొత్తం 127 మంది రక్తదానం చేశారు. అందులో బి.ఆర్.ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు 32 మంది రక్తదానం చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు గారు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన యువత ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకొని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు.అనంతరం కందుకూరు డీఎస్పీ సుబ్రహ్మణ్యం రక్త దానం చేసిన వారితో మాట్లాడుతూ అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈసందర్భంగా బి.ఆర్.ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్రబాబు,ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తదితర సిబ్బంది రక్తదానం చేసిన వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సిబ్బంది రాజారావు, వాసు,కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కందుకూరు గుడ్లూరు, కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు, లింగ సముద్రం, వి వి పాలెం పోలీస్ స్టేషన్ల ఎస్సై లు , పోలీస్ స్టేషన్ సిబ్బంది, కందుకూరు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు,స్వర్ణ స్వయం కృషి మానసిక, వికలాంగుల పాఠశాల సిబ్బంది, కందుకూరు రెడ్ క్రాస్ రక్త దాతల వాట్సప్ సభ్యులు,కావలి రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది, కందుకూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారు తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేసిన విద్యార్థులు

గిరిజనులకు కేంద్ర పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం:గిరిజలకు కేంద్ర పథకాలపై అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిర్సాముండా 150 వ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 5న జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 1 నుండి నవంబర్ 15వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన ప్రారంభి స్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల శాఖ, ట్రైబల్ కల్చర్ అండ్ ట్రైనింగ్ మిషన్ వారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు బివి నగర్ గిరిజన భవనంలో జరుగుతాయని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధికారులను, ఎన్జీవోలను స్వాతంత్ర సమరయోధులను ఆహ్వానిస్తామన్నారు.


పాటలు పాడుతున్న విద్యార్థులు

'ప్రకాశం'లో మెరిసిన తెలుగు ఇండియన్ ఐడల్ ఫైనలిస్టులు


ప్రజాశక్తి-కందుకూరు:ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఆవరణ శుక్రవారం సంగీతం, ఉత్సాహం, వెలుగులతో కళకళలాడింది. "కల్చరల్ ఫెస్ట్2025"లో ఆహా ఓటిటి వేదికపై సంచలనం సృష్టించిన తెలుగు ఇండియన్ ఐడల్ ఫైనలిస్టులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దీంతో క్యాంపస్ మొత్తం ఆనంద తరంగాలతో మార్మోగిపోయింది.ఫైనలిస్టులు ధీరజ్, పవన్ కళ్యాణ్, బృంద, శ్రీష్టి తమ మధుర గానాలతో విద్యార్థులను మంత్రముగ్ధులను చేశారు. ఒక్కో పాట ముగిసిన ప్పుడల్లా చప్పట్లు, హర్షధ్వానాలు మార్మోగాయి. ముఖ్యంగా "హ్యాపీ డేస్" పాటకు వందలాది మొబైల్ లైట్లు వెలిగించి విద్యార్థులు సృష్టించిన దశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల ఎనర్జీ అద్భుతంగా ఉంది. ఇండియన్ ఐడల్ బృందం అద్భుత ప్రదర్శనతో అందరినీ అలరించింది. విద్యార్థులు ఈ వేడుకను సంపూర్ణంగా ఆస్వాదించారు. ఇలాంటి కార్యక్రమాలు వారికి కొత్త ఉత్తేజాన్ని అందించి చదువుపై మరింత దృష్టి పెట్టేందుకు దోహదం చేస్తాయన్నారు.సింగింగ్ టీమ్ మాట్లాడుతూ ప్రకాశం విద్యార్థుల ఉత్సాహం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. వాళ్ల స్పందనతో మేము మరింత ఉత్సాహంగా పాడాం. ఇది మాకు అద్భుతమైన అనుభవం అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ సాంస్కతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సజనాత్మకతను పెంపొందిస్తాయి. ఇవి వారి సమగ్రాభివద్ధికి తోడ్పడతాయి అన్నారు.కార్యక్రమం అనంతరం కళాశాల మేనేజ్‌మెంట్, తెలుగు ఇండియన్ ఐడల్ టీమ్‌ను సత్కరించి, కృతజ్ఞతలు తెలిపింది. విద్యార్థులు ఇలాంటి సాంస్కతిక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కళాశాల మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కల్చరల్ ఫెస్ట్ లో వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, అకడమిక్ ఇన్‌చార్జ్ ఎస్.ఎన్. మీరావలి, కల్చరల్ క్లబ్ ఇన్‌చార్జ్ డా. పావని, హెచ్ఓడీలు, అధ్యాపకులు విద్యార్థులతో పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, అధ్యాపకుల అంకితభావం, గాయకుల ప్రతిభతో ఆ సాయంత్రం నిజమైన సంగీతోత్సవంగా మారిపోయింది.

రాకపోకలకు ఇబ్బందులు..

ప్రజాశక్తి-ఉలవపాడు: తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు రోడ్లు కొట్టుకొని పోయి రాకపోకలకు ఇబ్బంది కలిగించాయి. మండలంలోని వీరేపల్లి గిరిజన కాలనీ రోడ్డును శుక్రవారం మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయత్ రాజ్ తో మాట్లాడి రోడ్డును త్వరగా వేయించాలని కోరారు. మీరు త్వరగా రోడ్డు వేయించక పోతే నా సొంత నిధులతో నేనే రోడ్డు వేస్తానని తెలిపారు. అనంతరం 30 మంది గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు ,గంగిరెడ్డి ,చీమల రాజా, తలపనేని గోపి ,వెలిచెర్ల ధనకోటి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి


ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని వి.ఆర్.సి సెంటర్ నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు "జాతీయ ఏకతా దినోత్సవం" సందర్భంగా మేర యువ భారత్, ఎన్.ఎస్.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా మహా పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ నందన్, విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసులు, రిజిస్ట్రార్ శ్రీమతి సునీత, . సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, వివిధ కళాశాలల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ ఏకతా శపథం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నత్యాలు ప్రదర్శించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.




ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ 'ఇంటూరి'

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం హాజ రయ్యారు.ముందుగా అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కందుకూరు సబ్ డివిజనల్ అధికారి బాలసుబ్రహ్మణ్యంతో కలిసి ప్రారంభిం చారు.అనంతరం ఎమ్మెల్యే అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారు అంటే అది పోలీసుల త్యాగాల వల్లే సాధ్యమవుతుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం కష్టపడే ప్రతి పోలీసు సిబ్బంది సమాజానికి ఆదర్శం అని పేర్కొ న్నారు.కార్యక్రమంలో కందుకూరు సిఐ అన్వర్ బాషా, గుడ్లూరు సిఐ మంగారావు, కందుకూరు పట్టణ,రూరల్ వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు, గుడ్లూరు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


సరుకులు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణం 3వ వార్డు లో మొంథా తుపాన్ బాధ్యులకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలను సరంగా పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఎడ్యుకేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు,3వ వార్డు అధ్యక్షులు పువ్వాడి కోటయ్య,మొనపాటి సుబ్బరాజు(3వ వార్డు డీలర్) వేముల ఫణి(3వ వార్డు డీలర్), తెలుగు యువత ఉపాధ్యక్షులు గుర్రం మధు తదితరులు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు.

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ శంకర్‌రావు తెలిపారు. మండలంలోని బడేవారి పాలెం లేకున్నాంపురం గ్రామ సచివాలయాలను శుక్రవారం సచివాలయంలోని ఉద్యోగుల మూమెంట్ రిజిస్టర్ ల ను పరిశీలించారు. సకాలంలో విధులకు హాజరు గాని ఉద్యోగులకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్:గుడ్లూరు మండలం రావూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు పోలుగంగు శ్రీనివాస్ యాదవ్, ప్రమీల కుమారుడు బాలాజీ, సురేఖ వివాహం శుక్రవారం రావూరు గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు.ఆయన వెంట గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, బొబ్బూరి నాగేశ్వరరావు మరియు ఇతర నాయకులున్నారు..

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి-కందుకూరు: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో శుక్రవారం వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలతో ఇంటూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల ఆరోగ్యాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా అందించే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు.వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్యశాఖ అధికారులు, పారా మెడికల్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి, గ్రామ స్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు..ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందరూ కలసి పనిచేస్తే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించగలమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ పి రమేష్, సి.హెచ్.ఓ జి. శ్రీనివాసరావు ,నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ 'ఇంటూరి'

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో శుక్రవారం మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వైసిపి పోరాడుతుందని తెలియ జేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రయివేటుకు అప్పజెబుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలన్నారు. సంతకాల రూపంలో రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించా మన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు, చింతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది,కట్టా హను మంతరావు, వంకదారి కామేశ్వరి, గుత్తా గోపి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ 'బుర్రా'

హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారికి 12 శనివారములకు గాను లక్ష్మీ నరసింహస్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం డిప్యూటీ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నెల్లూరు జిల్లా బ్యాంకు వారి పర్యవేక్షణలో హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. కానుకల వివరాలు నగదు 1,02,56,994/బిలు, అన్నదాన హుండీల ద్వారా 3,63,706 భక్తుల కానుకల ద్వారా సమర్పించారు. బంగారం 120 గ్రాముల 90 మిల్లి గ్రాములు, వెండి 872 గ్రాముల 48 మిల్లీ గ్రాములు, 8 యుఎస్ డాలర్లు 125 పౌండ్స్, 286 రియాజ్, 110 దిశాన్స్, రూపంలో వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ తెలియజేశారు. హుండీల లెక్కింపునకు దేవస్థానం సిబ్బంది సేవాదళం నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.



విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు..

ప్రజాశక్తి-ఉలవపాడు:తుపాను కారణంగా మండల పరిధిలోని గ్రామాలన్నీ భారీ వర్షాలకు వరద నీటితోజలమయంగా మారాయి. ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఎం.పి.డి.ఓ సురేష్ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విష జ్వరాలు వ్యాపించకుండా ముందస్తుగా చర్యల్లో భాగంగా గ్రామాల్లో వీధులు, మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని, ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జ్వరాలు ప్రబలితే లక్షలాది రూపాయలతో పాటు ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. ఎన్ఆర్‌జిఇఎస్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీపీ మస్తానమ్మ, పశు సంవర్ధక శాఖ ఏడి సురేష్ నాయుడు, ఆర్డ.బ్ల్యూ.స్ ఏఈ రసూల్ బాషా, అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.



ఆదర్శప్రాయుడు చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రజాసేవలో ఆదర్శ ప్రాయుడు జెడ్‌పి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి పొన్నబోయిన చెంచలబాబుయాదవ్ రాజకీయరంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక చెంచురామయ్య నగర్‌లోని పొన్నబోయిన చెంచలబాబు యాదవ్ అతిథి భవనంలో జన్మదిన వేడుకలు అభిమానులు నాయకుల నడుమ ఘనంగా ఉత్సాహభరితంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై, చెంచలబాబు యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేయించి పూలమాలలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-దగదర్తి : కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ కారణంగా తీవ్ర నష్టం జరుగుతుందని దానికి వ్యతిరేకంగా శుక్రవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ వెలిగె మహేష్ నాయుడు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో సంతకాల సేకరణ చేపట్టామని మహేష్ నాయుడు తెలిపారు. మండల ఉపాధ్యక్షులు తాళ్లూరు శేఖర్ నాయుడు, యువత అధ్యక్షులు వజ్జిశ్వర్ మాధవరావు, మండల వైసిపి నాయకులు అనిల్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, వెంకటరమణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎంఎల్ఎ కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నిర్వహిస్తున్న కోటి సంతకాల ఉద్యమం కార్యక్రమం కావలి పట్టణం 31వ వార్డు నందు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-దగదర్తి : మొంథా తుపాను వల్ల సహాయక శిబిరాల్లో తలదాచుకున్న నిర్వాసితులకు తహశీల్దార్ పి.కృష్ణ శుక్రవారం మండలంలోని అనంతవరం పెద్ద పుతేడు తడికలూరు ధర్మవరం ఉలవపాళ్ల దగదర్తి తదితర గ్రామాల్లో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆర్ఐ ప్రియాంక, వీఆర్ఓ వేణుగోపాలు, వీఆర్ఎ సురేష్, పంచాయతీ కార్యదర్శి గున్నయ్య, అనంతవరం నాయకులు పొడమేకల కొండయ్య, నరహరి హరిబాబు, తోకల ఎల్లమందయ్య, సర్పంచి వెంకయ్య, తలారి సీనయ్య, అంగన్‌వాడీ కార్యకర్త, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-కావలి : అవినీతి వ్యతిరేక చట్టాలపై అవగాహన పెంచుకొని గాంధీజీ కలలు కన్న అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి కోరారు. కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె.వి.సుబ్బారెడ్డి అధ్యక్షులో అవినీతి నిర్మూలనపై శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఆఫీసర్ యస్.శ్రావణి, బి.మహేంద్ర, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం గంగవరం గ్రామంలో వెలసి ఉన్న గీతాంజలి కళాశాలలో శుక్రవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు విజిలెన్స్ అవేర్నెస్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ షేక్ సుభాని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విజిలెన్స్ తహశీల్దార్ కృష్ణప్రసాద్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రావణ్ కుమార్, కళాశాల డీన్ కిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని జెబికృ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రహీమ్ మాట్లాడుతూ మండల స్థాయిలో వ్యాసరచన పోటీలకు ఎంపిక చేసిన విజేతలను గుర్తించి అనంతరం కోవూరు నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి, డాక్టర్ అలీ అక్బర్ ఉన్నారు.

ఉద్యానవన పంటలు పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం ఇనమడుగు, వేగూరు గ్రామాల్లో మొంథా తుపాన్ వలన నష్టపోయిన ఉద్యానవన పంటలను శుక్రవారం భాగంగా నిమ్మ పరిశోధన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ హెడ్ డాక్టర్ ఎం.రామయ్య నిశిత పరిశీలన చేపట్టారు. ఈ పరిశీలనలో ఉద్యానవన అధికారి కార్తిక్, వివిఎ కీర్తన, గ్రామ ఉద్యానవన అసిస్టెంట్ శిరీష, తదితరులు ఉన్నారు.

టిడిపి నేతకు నివాళులు

ప్రజాశక్తి-ముత్తుకూరు : దుత్తపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దండు ఉదయ్ కుమార్ మృతి చెందడంతో సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం గ్రామానికి విచ్చేసి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. దండు మృతి బాధాకరమని ఎంఎల్ఎ ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని పార్టీపరంగా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనవెంట పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, స్థానిక నాయకులు దండు శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సరుకులు పంపిణీ

ప్రజాశక్తి కొడవలూరు : మండలంలోని నార్త్ రాజుపాలెం గిరిజన కాలనీలో మొంథా తుపాను బాధితులకు శుక్రవారం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఒక కుటుంబానికి రూ.3వేల నగదు కిలో నూనె ఉల్లగడ్డలు కిలో చక్కెర పంపిణీ చేశారు. కోవూరు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల అధికారులు టిడిపి నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు నాపై వెంకటేశ్వర్ నాయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కరకటి మల్లికార్జున, గ్రామ పార్టీ అధ్యక్షులు మందిపాటి రమణారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మయూరి సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

'నోవా బ్లడ్' రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఉదయగిరి : సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పోలీస్ సంస్మరణ వారోత్సవాలు జాతీయ ఐక్యత-2025 దినోత్సవంను సిఐ వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి కలిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ల ఆధ్వర్యంలో, నోవాబ్లడ్ సెంటర్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా సర్కిల్ పరిధిలోని 8 మండలాల పోలీసు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు కలిసి ర్యాలీగా బయలుదేరి పోలీస్ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. రక్తదాన శిబిరంలో అనేకమంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి, సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమంలో పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, నోవా బ్లడ్ సెంటర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గిరిజనులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం నాగులవరం గ్రామం గిరిజన కాలనీలో శుక్రవారం మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ భరత్ కుమార్, కావలి ఎఎంసి డైరెక్టర్ గణేశం రమేష్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు కంచర్ల మాధవి, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ ఎన్.పద్మనాభం, సర్పంచ్ రామారావు, ఎపిఎం, ఆర్ఐ, విఆర్ఒ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలంలోని నువ్వురుపాడు గ్రామపంచాయతీలోని ఎస్‌సి కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రఫిఖాన్ మాట్లాడుతూ ప్రతినెలా చివరి రోజున మండలంలోని ఒక ఎస్‌సి కాలనీలో లేదా ఎస్‌టి కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎస్‌సి, ఎస్‌టిలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమం కోసం అమలు పరుస్తున్న పథకాల గురించి వివరించారు.

ప్రజాశక్తి-కోవూరు : చట్టాలపై గిరిజనులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గిరిజన కాలనీలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి, ఎపిఎం సుబ్బరాజు, ఎఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య మాట్లాడారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, వెలుగు సిసి రాము, సంక్షేమాధికారి పద్మ, పంచాయతీ కార్యదర్శి సలీమ్, విఆర్ఒ నాగేశ్వరరావు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని రాజవోలు గ్రామంలోని ఎస్‌టి కాలనీ నందు సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి కులాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా, కాలనీ ఇల్లు ఇళ్ల స్థలాలు, వీధిలైట్లు, మంచినీరు సౌకర్యం తదితర మౌలిక వసతిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ వివేక్, డిప్యూటీ ఎంపిడిఒ మునిరత్నం, సర్పంచ్ రాజయ్య, హాస్టల్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలకపాటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ మస్తాన్‌వలీ, విఆర్ఒలు, గిరిజన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కావలి 'టిడిపి'లో అఘాథం..!

- ఎంఎల్ఎనే గొడవులకు కారణమా..?
- "మాలేపాటి" వివాదంతో రెండుగా పార్టీ
- "బీద"ను గెలుకుతున్నారా
- నేతలు, కార్యకర్తలు తలోదారి



కార్యకర్తను బీద రవిచంద్ర వాగ్వాదం



ఎంఎల్ఎ కారును చుట్టుముట్టిన మాలేపాటి అభిమానులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కావలి నియోజకవర్గంలోని టిడిపిలో తీవ్ర అఘాధం చోటు చేసుకుంది. ఎప్పటి నుంచి ఉన్న విభేదాలు ఒక్కసారిగా బయటకురావడంతో టిడిపి అధిష్టానానికి తలనొప్పిగా మారింది. పార్టీ ఏర్పాట్లు నుంచి టిడిపిలో కొనసాగుతోన్న నాయకులను టార్గెట్‌గా స్థానిక ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి గొడవులు సృష్టిస్తున్నారని, ఆపార్టీలోని ఓ గ్రూపు ఆరోపిస్తోంది. 2024ఎన్నికల తరువాత మాలేపాటి సుబ్బానాయుడును ఇబ్బందులకు గురిచేశారని, దాంతో ఆయన మృతి చెందారని ఆయన అనుచరులు శుక్రవారం దగదర్తిలో గొడవ చేసిన విషయం తెలిసిందే. చిన్న విషయాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు చుట్టాలని చూసింది. కావ్య అనుచరులనే అనుమానాలు ఆపార్టీలో ఉన్నాయి. ఇప్పుడు అక్కడ టిడిపిలో రెండు గ్రూపులుగా విడిపోయింది. ఈ పరిస్థితి టిడిపి నాయకులు, కార్యకర్తలకు తలనొప్పిగా మారాయని తెలుస్తోంది.

కావలి తెలుగుదేశం పార్టీలో విభేదాలు ఇప్పట్లో చల్లబడేలా కనిపించడం లేదు. 2024 ఎన్నికల్లో ఆపార్టీ ఘన విజయం సాధించింది. ఇందుకు అనేక రాజకీయ కారణాలున్నాయి. ఎక్కడ ఎక్కువ సార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. 2019లో పార్టీ ఓటమి తరువాత, బీద మస్తాన్‌రావు వైసిపికి వెళ్లిపోయారు. కావలి నాయకత్వ బాధ్యతలు బీద రవిచంద్ర తీసుకున్నారు.ఆయన నాయకత్వంలో మాలేపాటి సుబ్బానాయుడు ఇక్కడ పార్టీ అధ్యక్షులుగా కొనసాగారు. వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించారు. అనేక కేసులు నమోదయ్యాయి. 2024 ఎన్నికల్లో కావలి టికెట్ విషయంలో అనేక రాజకీయ పరిణామాలు జరిగాయి. బీద రవిచంద్ర, లేదా ఆయన సతీమణి జ్యోతి పోటీచేస్తారనే ప్రచారం జరిగింది. ఇది కాకపోతే సుబ్బానాయుడు అభ్యర్థిగా ఉంటారనే కొద్దిరోజులు నడిచింది. సామాజిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైసిపిలోఉన్న కావ్య కృష్ణారెడ్డి కావలి టిడిపి అభ్యర్థిగా రంగంలోకి వచ్చారు. అందరూ కలిసి టిడిపి విజయానికి కృషి చేశారు. భారీ మెజార్టీతో కావ్య కృష్ణారెడ్డి ఎంఎల్ఎగా విజయం సాధించారు..

తొలి నుంచి విభేదాలే...!

కావలి కృష్ణారెడ్డి ఎంఎల్ఎగా గెలిచినప్పటి నుంచి మాలేపాటి సుబ్బానాయుడుతో విభేదాలు కొనసాగాయి.. దగదర్తి కేంద్రంగా మాలేపాటి కుటుంబం టిడిపిలోనే కొనసాగుతోంది. కావలిలో మాలేపాటి పార్టీ కార్యాలయం ప్రారంభించి రాజకీయాలు నడిపారు. దీనిని సహించని ఎంఎల్ఎ నేరుగా కొందరు అధికారులకు ఫోన్ చేసి మాలేపాటికి, ఆయన అనుచరులకు ప్రభుత్వం తరుపు ఏలాంటి పనులు చేయొద్దని చెప్పినట్లు ప్రచారం ఉంది. ఇదే విషయాన్ని అనేక సార్లు పార్టీ యువనేత లోకేష్‌కు, పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు చెబుతూ వచ్చినట్లు సమాచారం. ఇద్దరు కలిసి పనిచేయాలని చెప్పినా ఇద్దరి మధ్య సయోధ్య కుదరలేదు. అందరి నాయకులకు చెప్పినా స్థానిక ఎంఎల్ఎనే సూపర్ ఫవర్ కావడంతో సుబ్బానాయుడు మాట చెల్లలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాలేపాటి సుబ్బానాయుడుకు ఇచ్చిన హామీతో ఏపి అగ్రో ఛైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టారు. ఇటీవల డిఆర్ ఛానల్‌లో అవినీతి జరిగిందని మాలేపాటి నేరుగా వెళ్లి అధికారులను నిలదీశారు. అటు తరువాత స్థానిక రెవెన్యూ అధికారులు ఆయన పొలాల్లోకి వెళ్లి వివాదం చేశారని సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన మనస్థాపం చెందారని ఆయన అనుచరులు చెబుతున్నారు.. మాలేపాటి సుబ్బానాయుడు, బీద రవిచంద్ర భూ వివాదం ముందుకు తీసుకొచ్చారు. ఇందులోనూ ఎంఎల్ఎ అనుచరుల హస్తముందనే ప్రచారం జరుగుతోంది. నేరుగా రవిచంద్ర, మాలేపాటి కుమారుడు మీడియాకు జరిగిన విషయం తెలిపారు. రాష్ట్రరాజకీయాల్లో బిజీగా ఉన్న బీద రవిచంద్రను వివాదాల్లో లాగుతుండడంతో కావలి టిడిపిలో విభేదాలు మరింత ముదిరినట్లు తెలుస్తోంది.

టిడిపి కార్యకర్తల ముష్టియుద్ధం..!

మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబంలో తీవ్ర విషాదం జరిగింది. కొద్ది రోజుల క్రితం ఆయన అన్నకుమారుడు భానుప్రసాద్ గుండెపోటులో మృతి చెందారు. రెండు రోజుల తరువాత మాలేపాటి బ్రేయిన్‌స్ట్రోక్‌లో విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జిల్లా నలుమూలల నుంచి ఆపార్టీ నేతలు, కార్యకర్తలు వచ్చినా స్థానిక ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి హాజరుకాలేదు. స్థానికంగా ఉన్నప్పటికీ ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. రెండు గ్రూపుల మధ్య వివాదం మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని శుక్రవారం జరిగిన సుబ్బానాయుడు ఖర్మకృతులకు వెళ్లాలని చెప్పినట్లు సమాచారం. పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ మంత్రి ఫరూక్‌తో కలిసి కావ్య కృష్ణారెడ్డి దగదర్తి వెళ్లారు. అక్కడ కనీసం కారు దిగకుండా మాలేపాటి అనుచరులు గోడవచేశారు . ఎవరూ చెప్పినా వినిపించుకోలేదు. సంతాప సభలోనూ ఎంఎల్ఎపై బహిరంగ విమర్శలకు దిగారు. ఇప్పటికే కావ్య, మాలేపాటి గ్రూపుల మధ్య విభేదాలు సర్దుబాటు అయ్యేలా కనిపించడం లేదు. ఈ పరిణామాలు టిడిపి అధిష్టానానికి తలనొప్పిగా మారింది.

వికసించిన 'శాంతినికేతన్' కుసుమాలు..

ప్రజాశక్తి-అనంతసాగరం



ఎస్‌జిఎఫ్ డివిజన్ లెవెల్ అథ్లెటిక్ కాంపిటీషన్‌లో శాంతినికేతన్ విద్యార్థులు ప్రతిభను చాటారు. అండర్-17 100, 200మీటర్ల పరుగు పందెలో డి.కిరణ్ ప్రథమ స్థానం, 400, 800మీటర్ల పరుగు పందెంలో సిహెచ్ సాయిరామ్ ప్రథమ స్థానం, డిస్క్ త్రోలో వివేక్ ద్వితీయ స్థానం, జావిలిన్ త్రోలో కె.శ్రీవర్ధన్ 1500 మీటర్లు పరుగు పందెంలో కె.వివేక్ ప్రథమ స్థానం, 1500మీటర్లు పరుగు పందెంలో ఎన్ కార్తీక్ ద్వితీయ స్థానం,5.కి.మీ పరుగు పందెంలో కె వివేక్ ప్రథమ స్థానం,హై జంప్ లో డి కిరణ్ ద్వితీయ స్థానం సాధించారు. అలాగే అండర్ 17బాలికల పరుగు పందెంలో ఎస్‌కె మాహీన్ 100, 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ, ప్రథమ స్థానం, ఏ అనిత 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, లాంగ్‌జంప్ ప్రథమ స్థానం, డిస్కస్ త్రోలో ఎస్‌కె జువే రియా ద్వితీయ స్థానం, 800మీటర్ల పరుగు పందెంలో ఎన్.సింధు తృతీయ స్థానం, 3కిలోమీటర్ల పందెంలో వై.రచన ప్రథమ స్థానం, అండర్ -14లో 6 డి 600మీటర్ల పరుగు పందెంలో జగన్ ప్రథమ స్థానం, ఎం.నవ్య 400మీటర్ల పందెంలో ద్వితీయ స్థానం సాధించారు. జిల్లా స్థాయికి వెళుతున్న విద్యార్థులకు కోచ్ మల్లికార్జున, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

డివిజన్‌స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూర్ డివిజన్ స్థాయిలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, షటిల్, బ్యాడ్మింటన్ అండర్ -14, -17 విభాగాలలో బాల బాలికలకు పోటీల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ క్రీడలను ఆత్మకూరు టిడిపి పట్టణ కార్యదర్శి తుమ్మల.చంద్రారెడ్డి టిడిపి నాయకులు పిడికిటి.వెంకటేశ్వర్లు నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి ప్రారంభించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయిలో జరుగు సెలక్షన్‌కు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు టిడిపి నాయకులు, ఆత్మకూరు డివిజన్‌లోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి స్మారక బాలల దినోత్సవ ఆటల పాట సాంస్కృతిక పోటీలు పోటీలు కార్యక్రమం విశ్వోదయ విద్యాసంస్థల ఆవరణంలో శనివారం ఉదయం 9:30 గంటలకు జవహర్ భారతి క్రీడా మైదానంలోని డాక్టర్ డి.ఆర్. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో జరుగుతాయని, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణ, ముఖ్య అతిథిగా సభాధ్యక్షులుగా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనంతాతి రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు.

ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్





ఎ.ఐ.టి. యు.సి. 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆత్మకూరు పట్టణం మున్సిపల్ ఆఫీస్ సెంటర్‌లో ఎఐటియుసి ఆత్మకూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు విచ్చేసి జండా ఎగురావేసి అనంతరం కేక్ కట్ చేసి కార్మికులకు పంచిపెట్టేరు. ఈ సందర్భంగా యామాల మధు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తూ కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్మికులకు హాని చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్దించా లన్నారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇండ్ల అంకమ్మ, ఎఐటియుసి నాయకులు బెల్లంకొండ వెం జ ర త్త య్య, నాగేంద్ర, రమణయ్య, కొండయపాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కార్మిక హక్కుల కోసం కృషి చేస్తున్న ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎఐటియుసి ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ జెండా ఆవిష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, రైతు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లె అంకయ్య, కార్యదర్శి టి.వెంకటేష్, సిపిఐ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, దమ్ము దర్గాబాబు, చేవూరు కొండయ్య, కే నాగరాజు, పి బోస్, వై రవి, పి.శీను, ప్రభావతి, కే.లక్ష్మమ్మ, ఒలిపి లక్ష్మి, తదితరులున్నారు.

బెల్ట్‌షాపులు తొలగించాలని ఆందోళన



ఆందోళన చేపడుతున్న గ్రామస్తులు


ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తమ గ్రామంలో బెల్ట్ షాపులను తొలగించాలని బోయలసిరివెళ్ల గ్రామస్తులు ఆత్మకూరు ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆందోళన దిగారు. అనంతరం ఎక్సైజ్ సిఐ అందుబాటులో లేకపోవడంతో ఎక్సైజ్ ఎస్ఐ గౌతమ్ కి బెల్ట్ షాపులో తొలగించాలని అర్జీ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో విపరీతంగా మద్యం బెల్టు షాపులు వెలిశాయని దాంతో గ్రామంలోని చిన్నా.. పెద్దా.. అందరూ పనులకు వెళ్లాల్సింది మానేసి, రాత్రనక పగలనక మద్యానికి బానిసలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారుల ప్రోత్సాహంతో తమ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులలో మద్యం విక్రయాలు జరుగుతున్నా యని ఆరోపిస్తున్నారు. తాము ఎన్నిసార్లు సంబంధిత అధికారుల వద్ద మొరపెట్టుకున్నా స్పందించిన దాఖలానే లేవని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామంలో బెల్ట్ షాపులను నిరోధించాలని గ్రామస్తుల విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనంతరం ఎక్సైజ్ సిఐ నారాయణమ్మతో గ్రామస్తులు ఫోన్లో సంప్రదించగా బెల్ట్ షాపులు నిరోధించడానికి శాఖ మాత్రమే పనిచేస్తుందా గ్రామంలో విఆర్ఒ, పోలీసులు మిగిలిన అధికారులు లేరా అంటూ ప్రశ్నించారు. బెల్ట్ షాపులు వద్దని గ్రామంలోని పెద్దలతో తీర్మానం చేసుకోమని సలహాఇచ్చారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు



ప్రజాశక్తి బిట్రగుంట : కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో బోగోలు మండల విద్యుత్ శాఖ అధికారి జడరాయ బోగోలు పంచాయతీ అరవపాలెం గ్రామంలో శుక్రవారం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేశారు. నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫారంను బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, నాగులవరం వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు టౌన్ అరవపాలెం బృందావనం ప్రాంతాలలో సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫారం లో ఓల్టేజ్ సమస్యను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొని వెళ్లడంతో సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్‌ఫారంను ఏర్పాటు చేశారని, బోగోలు మండలంలో 16 పంచాయతీలో ఉన్న విద్యుత్ సమస్యలను విద్యుత్ శాఖ ఏఈ జడ రాయ ఒక్కొక్కటిగా పరిష్కరించుకొంటూ వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ జడరాయ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఉన్న గ్రామాలలో యుద్ధప్రాతిపదిక మీద విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్నామని కోవురుపల్లి1, కడనూతల2, కొత్తూరు1 గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు పిడుగుపాటుకు విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు కాలిపోవడంతో వెంటనే వాటిని మరమ్మతులు చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూశామని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు సీనియర్ నాయకులు బోగిరి ప్రభాకర్, విద్యుత్ శాఖ లైన్‌మెన్ బ్రహ్మయ్య, టిడిపి నాయకులు, కార్మికులు తదితరులున్నారు.

ఎంపిడిఒకు అభినందనలు



ప్రజాశక్తి-ఉదయగిరి : వరద బాధిత కుటుంబంమైన ఎస్‌టి ఇండ్ల చంచమ్మ కుటుంబ సభ్యులు కాలనీ వాసులు ఎంపిడిఒ బి శ్రీనివాసులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని కొత్తపల్లి ఎస్‌టి కాలనీవాసులు మాట్లాడుతూ తుపాన్ కారణం వల్ల బిజ్జంపల్లి హైస్కూల్లో పునరావస కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆదుకోవడం జరిగిందని అందుకు ప్రభుత్వం అందించే వరద సహాయంను బ్యాంకు ద్వారా అందుకునేందుకు బ్యాంక్ అకౌంటు లేక ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్న ఆ కుటుంబంను ఎంపిడిఒ విషయం తెలుసుకొని మా గ్రామానికి వచ్చి ఆయన సొంత ఖర్చుతో ఉదయగిరికి తీసుకువెళ్లి కెనరా బ్యాంక్ అకౌంట్ చేయించి వరద సహాయక నగదును అందజేసేందుకు సహకరించారన్నారు. తుపాన్‌లో కూడా మా గ్రామంలో గర్భవతి ప్రసవంకు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ఆయన సొంత ఖర్చులతో ఉదయగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి సిబ్బందితో పర్యవేకణ చేయించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారని అందుకు ఎంపిడిఒకు తమ కుటుంబం కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

నిరుపేదలు లేని రాష్ట్ర నిర్మాణమే లక్ష్యం

ప్రజాశక్తి-కావలి

నిరుపేదలు లేని రాష్ట్రాన్ని నిర్మించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో కావలి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ సి.ఐ. సుంకర శ్రీనివాసులు ఆధ్వర్యంలో 8మంది నిరుపేదలకు ఎంఎల్ఎ చేతుల మీదుగా 8 కుటుంబాలను దత్తత తీసుకొని వారి జీవన ఉపాధి కోసం తోపుడు బండ్లను అందజేశారు. ఆ కుటుంబాలకు ఏం అవసరం వచ్చినా అండగా ఉంటామన్నారు. కావలి నియోజకవర్గంలో దాతలు ముందుకు వచ్చి పేదలను దత్తత తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి పరిచాలని ఎంఎల్ఎ కోరారు. 8 మందికి జీవన ఉపాధి కల్పించిన ఎక్సైజ్ సిఐ సుంకర శ్రీనివాసులు, ఎస్‌ఐలు ప్రసన్న కుమార్, భాషావలీ, వారి సిబ్బందిని ఎంఎల్ఎ అభినందించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, టిడిపి యువ నాయకులు రావి విజయ్, బిట్రగుంట వెంకట్రావు, వల్లేరి వెంకట కిరణ్ కుమార్, పి-ఫోర్ సభ్యులు సత్యానంద్ వారి బృందం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రెస్క్యూ టీమ్‌కు అభినందనలు

ప్రజాశక్తి-సంగం

సంగం పెన్నానదిలో వరద ప్రవాహానికి కొట్టుకొచ్చి ఇరుక్కున్న బోట్లను ఒడ్డుకు చేర్చేందుకు కృషి చేసిన రెస్క్యూ టీమ్‌ను ఆర్‌డిఒ పావని, డిఎస్‌పి వేణుగోపాల్, సోమశిల ప్రాజెక్ట్ చైర్మన్ కేశవ చౌదరి, సిఐలు ఘనంగా సన్మానించారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ముత్తుకూరు పట్టపు కాపులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బ్యారేజీకి ఇబ్బంది కలగకుండా బోట్లను చాకచక్యంగా ఒడ్డుకు చేర్చేందుకు వారు చేసిన ప్రయత్నాలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ సోమ్లా నాయక్, సంగం సిఐ వేమారెడ్డి, ఆత్మకూరు సిఐ గంగాధర్, సంగం ఎస్‌ఐ రాజేష్, చేజర్ల ఎస్‌ఐ తిరుమలరావు, ఎఎస్‌పేట ఎస్‌ఐ సైదులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ వర్ధంతి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ఇందిరా గాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. లైబ్రేరియన్ సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం భారతి, స్కూల్ టీచర్లు పద్మరేఖ, రజిత, స్కూలు విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు నివారించాలి

ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరు మండలం రాచవారిపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో గుంటలలో నీరు నిల్వ ఉండటం వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని దుత్తలూరు వైద్యాధి కారి డాక్టర్ ఆయుబ్ అప్సర్ సూచించారు. మండల పరిధిలోని రాచవారిపల్లిలో ఇంటింటికి తిరుగుతూ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించారు. నీటి నిల్వను కాలువలలో బ్లీచింగ్ వేయించారు. అనంతరం సిజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశావర్కర్ సరోజ, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PUTTHA SIREESHA (Old name), Resident at D.No. 27-1-1415, Lucky Board Center, Balaji Nagar, Nellore-524002, AP. Here by declare that after marriage changed my name as

VELAMURU SIREESHA
(New name)
W/o VELAMURU ANIL KUMAR

In the Court of the VIII Addl. District Judge : Nellore.
A.S.No. 88 / 2023

Ganjam Rajeswari - Appellant / Plaintiff
Vs
Thanneeru Ramesh Babu - Respondent / Defendant

Notice

To,
Thanneeru Ramesh Babu,
S/o **Venkata Subbaiah,** Working as Attender in ZP High School, Gandavaram Village, Kodavalur Mandal, Residing at Opp: R&B Bunglow, Kovur (V) & (M), SPSR Nellore District.

పై నెంబరున అప్పిలెంట్/వాది తే10-03-2023దిన నెల్లూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.No.138/2018 అను దావాలో ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో అప్పిలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పిలులో మీకు నోటీసు నిమిత్తం **తే10-11-2025** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.ఎస్.సునీత
అప్పిలెంట్ / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 22 / 2022

Union Bank Of India Erstwhile Andhra Bank, A.K.Nagar Branch, Nellore. Represented by its **Branch Manager** - Plaintiff
Vs
1. M/s. Ashok Life Style, rep.by its Prop: **Pakanati Krishna Priya** and another - Defendants

Notice

To,
D1. M/s. Ashok Life Style, rep.by its Prop: **Pakanati Krishna Priya,** W/o **P.Ashok Kumar Reddy,** residing at : Shop No.8, NMC Complex, Opp: Madhura Sweets, Subedhar Pet, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే01-12-2025** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ రాష్ట్ర వినియోగదారులు వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ వారి ముందు
ఎఫ్.ఎ. నెం. 270/2025

బిట్వీన్ :
పుర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై ఇట్స్ సిఇఓ .... అప్పిలెంట్
అండ్
జన లావణ్య అండ్ అనదర్ .... రెస్పాండెంట్స్
ఆర్2 : పుర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్/ ఆథరైజ్డ్ పర్సన్, బ్రాంచి హెడ్, గ్రౌండ్‌ఫ్లోర్, 26-11-933/2, ఎవెన్యూ వార్డ్ నెం.26-III మినీ బైపాస్ రోడ్డు, మెగామార్ట్ ఎదురు, నెల్లూరు-524004 (4 టౌన్ పోలీస్‌స్టేషన్ లిమిట్స్)

పై నెంబరు అప్పీలు ప్రతివాది నెం. రెస్పాండెంట్-2 పై రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ వారి ఎదుట హాజరు నిమిత్తం ది. 21-11-2025 వాయిదా అయివున్నది. కావున పై ప్రతివాది ఆర్2 పుర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, నెల్లూరు. వారు ది. 21-11-2025 ఉదయం 10-15 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొన వలయును. లేనియెడల రెస్పాండెంట్ నెం-2 పై పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ రాష్ట్ర వినియోగదారులు, వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ ఉత్తర్వులననుసరించి)

డి.శ్రీరామ్ పవన్‌కుమార్,
అడ్వకేట్,
డోర్ నెం. 45/4-2/3ఎ, సెకండ్ ఫ్లోర్
ఆర్.కె. ఎన్‌క్లేవ్,శ్యామ్‌నగర్,
లబ్బీపేట, విజయవాడ - 520010,
సిహెచ్‌ఆర్ లీగల్ అసోసియేట్స్.
సెల్ నెం. 9492941223.

శ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి నెల్లూరు వారి కోర్టులో
E.A.No. 386/2025
E.P.No.116/2024
O.S.No. 16/2003

దంతం సునీల్ రాజు,
మరియు 3 ఇతరులు - పిటిషనర్లు
Vs
1. మండల శ్రీనివాస రెడ్డి
మరియు 9 ఇతరులు - రెస్పాండెంట్లు

నోటీసు

టు,
ఆర్11. ది ప్రాపర్టీస్ అసోసియేషన్ ఆఫ్ బాప్టిష్టు చర్చెస్ **ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ జి.డి.డి.దివాకర్,** తండ్రి దేవదానం, ఎ.బి.ఎం. కాంపౌండ్, కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున పిటిషనర్లు పై తెలిపిన కోర్టులో క్లయిమ్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు క్లయిమ్ పిటిషన్ లో 11వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే17-11-2025** దికి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.లోకనాథ రావు, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్లు తరపు అడ్వకేట్,
LIG-1-14, నిప్పో వెనుక, హౌసింగ్ బోర్డు కాలనీ,
నెల్లూరు. సెల్: **98853 54067**

శ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి నెల్లూరు వారి కోర్టులో
E.A.No. 387/2025
E.P.No.116/2024
O.S.No. 16/2003

దంతం సునీల్ రాజు,
మరియు 3 ఇతరులు - పిటిషనర్లు
Vs
1. మండల శ్రీనివాస రెడ్డి
మరియు 9 ఇతరులు - రెస్పాండెంట్లు

నోటీసు

టు,
ఆర్11. ది ప్రాపర్టీస్ అసోసియేషన్ ఆఫ్ బాప్టిష్టు చర్చెస్ **ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ జి.డి.డి.దివాకర్,** తండ్రి **దేవదానం,** ఎ.బి.ఎం. కాంపౌండ్, కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున పిటిషనర్లు పై తెలిపిన కోర్టులో స్టే పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు స్టే పిటిషన్‌లో 11వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే17-11-2025**దికి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జె.లోకనాథ రావు, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్లు తరపు అడ్వకేట్,
LIG-1-14, నిప్పో వెనుక, హౌసింగ్ బోర్డు కాలనీ,
నెల్లూరు. సెల్: **98853 54067**